సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతి

మార్కాపురం టౌన్: సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీలో 10వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్ కాలనీలో డీబీటీ ద్వారా 5,289 మందికి రూ.13.65 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా 438 మందికి రూ.31.38 కోట్లు.. వెరసి మొత్తం రూ.44.98 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ దారివేముల హర్షిత, షెక్షావలి, ఉస్మాన్, కరీముల్లా, సీఎం ఖాశీం, మస్తాన్, గోపి, నాయబ్, రంగయ్య పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని రాయవరం-1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించారు. ఈఓఆర్డీ నారాయణరెడ్డి, సెక్రటరీ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని చినారికట్ల సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.16 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. నోడల్ అధికారి జనార్దన్, సర్పంచ్ జి.అనురాధ వెలుగొండయ్య, ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మి బంగారురెడ్డి, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ కంది వెంటరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మార్కాపురం: సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.19.94 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ పెద్ద మస్తాన్ పార్టీ మండల అధ్యక్షుడు మురారి జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీఓ నర్సింహులు, కోఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, మల్లారెడ్డి, సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: పరిపాలన, సంక్షేమానికి దిక్సూచిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మారారని, ఆయనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సచివాలయం-4లో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్లు, సచివాలయాల వ్యవస్థ ప్రవేశ పెట్టి రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. అనంతరం తిరుమలగిరి కాలనీలో నాయకులు పల్లె నిద్రచేశారు. ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, సర్పంచ్ అరుణాబాయి, నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డితోనే పేదల జీవితాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐనముక్కలలో 4వ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మజీద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, గుమ్మా యల్లేష్, యక్కంటి మల్లారెడ్డి, యక్కంటి లింగారెడ్డి, చిట్యాల యోగిరెడ్డి, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, లాలునాయక్, దూదేకుల రసూల్, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, కార్యదర్శి మోహనరావు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి ఇంట్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు.

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించాలని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏబీఎం పాలెం సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అంబవరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ఈఓఆర్డీ చెన్నారావు ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వలి, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



వై.పాలెంలో అభివృద్ధి బోర్డును ప్రారంభిస్తున్న నాయకులు

కంభం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమాన్ని బుధవారం కంభం-4 సచివాలయం పరిధిలో నిర్వహించారు. సంక్షేమ పథకాల డిసిప్లే బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: పేద, బడుగు వర్గాల అభివృద్ధి కోసం అమలువుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పుల్లలచెరువు మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ముటుకుల సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నోడల్ అధికారి ఆధ్వర్యంలో సర్పంచ్ దీవనయ్య అధ్యక్షతన నిర్వహించారు. నాయకులు బి.సాంబయ్య, బి.కృష్ణారావు, జి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కురిచేడు: ప్రతి చిన్న గ్రామాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయటం వైఎస్ జగన్ మోహనరెడ్డికే సాధ్యమైందని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి పేర్కొన్నారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని పెద్దవరంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనరు వైవీ సుబ్బయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, సర్పంచ్ మారెల్ల నరసమ్మ, ఈఓఆర్డీ ప్రసాదరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

దర్శి: ఓ వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు అమలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి అన్నారు. స్థానిక కొత్తపాలెం సచివాలయం, శామంతపూడి సచివాలయాల పరిధిలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం జరిగింది. జేసీఎస్ కన్వీనర్‌లు బత్తినేని వెంకటేశ్వర్లు, ఎదురు కోటిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా పాల్గొన్నారు.

రాచర్ల: జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని చినగానిపల్లె సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన అంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, చినగానిపల్లె సర్పంచ్ పగడాల రమేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకుడు సూర పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారిపేట: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024లో కూడా సీఎంగా ఎన్నుకోవాలని జెడ్పీటీసీ బీవీ రాజయ్య, మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నేకునాంబాద్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు ఖాజామీయా, సర్పంచ్ పాల్గొన్నారు.

దొనకొండ: పేద ప్రజలు గ్రామాల్లో ఎల్లప్పుడూ క్షేమంగా ఉండాలని, వారికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయమని, వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంక్షేమం కల్పించడమే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమని ఎంఎల్‌ఓ కాలూరి మార్టిన్ తెలిపారు. మండలంలోని పెదన్నపాలెం సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం సర్పంచ్ మిండాల మంగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ పాల్గొని మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం, అభివృద్ధి మన రాష్ట్రంలో ఉందని జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్ తెలిపారు. నా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ నాగరాజు పాల్గొన్నారు.

పెద్దారవీడు: పేదలకు మంచి జరగాలంటే 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలో దేవరాజుగట్టు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, సర్పంచ్ ఆదినారాయణ, పార్టీ నాయకులు వెన్నా శివకృష్ణారెడ్డి, నందిరెడ్డి రఘునాథరెడ్డి, వల్లెల ఈశ్వరరెడ్డి, మెట్టు భాస్కరరెడ్డి, చెన్నారెడ్డి, దండా రామకృష్ణారెడ్డి, సొంటి నాగార్జునరెడ్డి, సయ్యద్ ఖాజా పాల్గొన్నారు.

ముండ్లమూరు: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పులిపాడులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ టీసీ రత్నం రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నన్నపురెడ్డి భిక్షాలురెడ్డి, మాజీ సర్పంచ్ ఏలియా పాల్గొన్నారు.

సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం


● ప్రభుత్వానికి రూ.87 వేలు ఆదాయం

పొదిలి రూరల్: మండలంలోని ఏలూరులో గతంలో పట్టుబడిన 180 టన్నుల ఇసుకను అధికారులు బుధవారం బహిరంగంగా వేలం వేశారు. టి.సల్లూరులో 30 టన్నుల ఇసుకను వేలం వేయగా అదే గ్రామానికి చెందిన రావి దుర్గారావు రూ.15 వేలకు దక్కించుకున్నారు. ఏలూరులో 150 టన్నుల ఇసుకను వేలం వేయగా అదే గ్రామానికి చెందిన దర్శాశి శ్రీను రూ.72 వేలకు సొంతం చేసుకున్నారు. వేలాన్ని తహసీల్దార్ సీహెచ్ అశోక్‌కుమార్‌రెడ్డి, పొదిలి ఎస్సై వెంకటసైదులు, సర్పంచ్ సింగయ్య, వీఆర్వో మురళి, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

నేడు సూదనగుంటలో..

పొదిలి మండలంలోని గురుగుపాడులో గతంలో సీజ్ చేసిన 210 టన్నుల ఇసుకను గురువారం సాయంత్రం సూదనగుంట సచివాలయంలో వేలం వేస్తున్నట్లు తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

కుల జనగణనపై బీసీ నేతల హర్షం



సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్న బీసీ నాయకులు

మార్కాపురం: రాష్ట్రంలో కుల జనగణనకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీసీ(బ్రిలియంట్స్ కమ్యూనిటీ) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్‌పీ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో కుల జనగణన జరపాలన్న డిమాండ్ దశాబ్దాలుగా వినిపిస్తోందని, అయితే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడంపై తాము సంతోషంగా ఉన్నామన్నారు. బీహార్‌లో కుల జనగణన చేపబీసీ జనాభా 64 శాతం ఉన్నట్లు తెలిసిందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు రంగస్వామిగౌడ్, పురుషోత్తమ్, చక్రపాణి యాదవ్, డి.ఆదాం సాహేబ్, శీను, నాగార్జునగౌడ్, మండ్లా శ్రీనివాస్, రమణగౌడ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు దివ్యాంగుల శిబిరం

యర్రగొండపాలెం: వివిధ ప్రతిభా వంతులు, వయోవృద్ధుల కోసం ఈ నెల 17వ తేదీన స్థానిక బీఆర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్ రాం ఆడిటోరియంలో ఉచితంగా ఎసెస్‌మెంట్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన బుధవారం తెలిపారు. క్యాంప్‌లో వీల్‌చైర్స్, ట్రై సైకిళ్లు, బ్యాటరీ ఆపరేట్ ట్రై సైకిళ్లు, చంక కర్రలు, అంధుల చేతికర్రలు, శ్రవణ యంత్రాలు ఉచితంగా మంజూరు చేసేందుకు అర్హులను ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు. క్యాంప్‌లో పాల్గొనేవారు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, యూడీ ఐడీ కార్డు, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్సులు తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మురళీకృష్ణయాదవ్

కొనకనమిట్ల: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ అధికారులు పనిచేయాలని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, పశుసంవర్ధకశాఖ, విద్య, వైద్యం, హౌసింగ్, ఉపాధి, వైఎస్సార్ క్రాంతి పథం, అంగన్‌వాడీలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై కొందరు అధికారులు స్పందించలేదని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఈఓఆర్డీ రావూరి జనార్దన్, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే సామాజిక ప్రగతి

మార్కాపురం: సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా ఆధునిక అవసరాలు కంప్యూటర్ల వైపు నడిపినా పుస్తక పఠనం విడవకూడదని ఒక పుస్తకం 100 మంది మంచి మిత్రులతో సమానమని ప్రముఖ విద్యావేత్త విశ్రాంత ఆర్జేడీ డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, సాధనా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మధుసూదన్ పేర్కొన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. తాళపత్ర గ్రంథాలు, విజ్ఞాన సర్వస్వాలు, పదకోశాలు, కావ్యాలు, పెద్దబాలశిక్ష తదితర అమూల్య గ్రంథాలను ఆయన పరిచయం చేస్తూ వీటిని ప్రతి ఒక్కరూ చదవాలని చెప్పారు. పుస్తక పఠన ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు, జూనియర్స్ సీనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు జీవీ శివారెడ్డి, కె.విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, అమీనా తదితరులు పాల్గొన్నారు.

ఆటోను కారు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

పెద్దారవీడు: ముందు వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను వెనుక వస్తున్న కారు ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని దేవరాజుగట్టు సమీపంలో పెట్రోల్ బంకు వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. కొనకలమిట్ల మండలం గార్లదిన్నె గ్రామానికి చెందిన డ్రైవర్ భీమబోయిన కొండగురవయ్య, సానికొమ్ము లక్ష్మీనారాయణరెడ్డి, కోలగట్ల శ్రీనివాసరెడ్డిలు కలిసి త్రిపురాంతకం మండలం దుపాడులో లక్ష్మీనారాయణరెడ్డి కుమారుడు పెళ్లి చూపులకు ఆటోలో వెళ్తున్నారు. స్వగ్రామానికి వస్తున్న సమయంలో గుంటూరు నుంచి గిద్దలూరు వైపు వెళ్తున్న కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ రాజ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌కి పది రోజుల జైలు

దర్శి: మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి దర్శి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఒకరికి పది రోజులు, మరొకరికి వారం రోజులు జైలు విధిస్తూ తీర్పునిచ్చారు. మద్యం తాగి వాహనం నడుపుతుండగా పోలీసులు తనిఖీ చేసి కోర్టుకు హాజరు పరచగా వారికి శిక్ష విధించినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.









విద్యార్థులకు చెస్ పోటీలు

యర్రగొండపాలెం: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు చెస్ పోటీలు ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలో సీనియర్స్ విభాగంలో చిట్టి శ్రీనివాసరెడ్డి, పీడీ దిలిప్‌కుమార్, ఎస్.హరి తేజ, జూనియర్స్ విభాగంలో అంజయ్య, సయ్యద్ అబ్దుల్ అజీజ్, జి.మనోజ్ కుమార్‌లకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గ్రంథపాలకురాలు కె.ఝాన్సీ అందజేశారు.

కోల్డ్ స్టోరేజీని ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

బేస్తవారిపేట: మండలంలోని నేకునాంబాద్ సమీపంలో ధాన్యం కోల్డ్ స్టోరేజీని ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం ప్రారంభించారు. బేస్తవారిపేటకు చెందిన మెడికల్ షాపు యజమాని మిచ్చన గట్ల సుబ్రహ్మణ్యం శ్రీవెంకట లక్ష్మీ కోల్డ్‌స్టోరేజీని ఏర్పాటు చేశారు. రైతులకు ధాన్యం నిల్వ చేసుకునేందుకు ఎంతో ఉపయోగకరమైన కోల్డ్ స్టోరేజీని బేస్తవారిపేట మండల పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి పాల్గొన్నారు.



రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి

త్రిపురాంతకం: సహకార పరపతి సంఘాల ద్వారా రైతులను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పురాంతకం సొసైటీ కార్యాలయంలో జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించారు. సభ్యుడు బాబూరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

విశ్వకర్మ కౌసల్ యోజనకు దరఖాస్తు చేసుకోవాలి

దర్శి: ప్రధానమంత్రి విశ్వకర్మ కౌసల్ యోజనకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి కోరారు. స్థానిక బంగారం బావి వద్ద బ్రహ్మంగారి దేవాలయంలో విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వివిధ చేతి వృత్తుల వారి దరఖాస్తులను సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు ఉచితంగా ఆన్‌లైన్ చేశారు. సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు సాయికుమార్, ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, నాయకులు దొడ్డెటి పల్లి రామేశ్వరాచారి, చోడా చంద్రశేఖర్, మునగంటి ఆంజనేయులు, శ్రీనివాసులు, వీరాంజనేయులు, విశ్వరూపాచారి పాల్గొన్నారు.





